# సమాధులా? పునాదులా?

* రచన : కాళ్ళశ్రీ లక్ష్మి *

తెల్లారుతోంది! పిచ్చులు అరుస్తున్నాయి! గుడిసెల్లోంచి రాత్రి తాగిన మత్తులోంచి బయటపడి బయటకు వస్తున్నారు! తాటి చాపమీద తొంగున్న ఎంకడికి నిద్ర మట్టుకు రాలేదుగాని–ఏందిరా దేవుడా! సంసారం ఎలా సాగాలిరా? అని తెగ ఆలోచించేస్తున్నాడు. లోపలి నుండి వుండి వుండి సన్నగా పెళ్ళాం రత్తాలు మూలుగులు వినిపిస్తున్నాయి! ఆ సన్నటి రొద వాడి ఆలోచనలకు మరీ వెనక్కు నెట్టుకొని పోయాయి.

కోనసీములోని ఓ పల్లెటూళ్ళో పుట్టిన వెంకటేశుకి గూడెంలో పుట్టిన రత్తాలు అనబడే రత్తికి ఆ బ్రహ్మ పుట్టగానే కలిపేసినాడు గామోను. మరి, గూడెం పని మీద వెళ్ళిన వెంకడికి రత్తాలు కనబడ్డం ఏమిటి! ఇద్దరూ మాట్లాడుకోవడం ఏమిటీ! వెంటనే జై పరమేశ్వరా అని రెండో కంటికి తెలియకుండా విశాఖపట్నం పొలిమేరల్లో పడ్డం. వెంటవెంటనే జరిగిపోయాయి – ఇదంతా 17 యేండ్ల క్రిందట మాట – పట్నం వచ్చినకాడ్నించి పాచిపని చేసి రత్తి, కూలిపని చేసి వెంకడూ వాళ్ళ పొట్ట పోసించుకుంటున్నారు.

అయితే వాళ్ళకు ఆదాయం పెరిగిందో లేదో కాని... పిల్లలు మాత్రం–ఒకటి, రెండూ ఏళ్ళ తేడాలతో తయారయారు! ఇప్పటికి ఆరుగురు. మళ్ళా రత్తికి నెలలు!

అంతకంతకూ మూలుగులు ఎక్కువవుతున్నవి! మెల్లగా పైకి లేచిన వెంకడు తడిక జరిపి లోపలికి వెళ్ళాడు. రత్తి అవతలకు తిరిగిందోగాని మెల్లగా వుచ్ఛ్వాస నిచ్ఛ్వాశాలు పీలుస్తున్నది! పెద్దపిల్ల ఎక్కడుందో దానిపక్క ఖాళీగా వుంది. తతిమ్మా పిల్లలంతా అడ్డదిడ్డంగా పడున్నారు... తెగిస్తే మాత్రం ఏముంది తాగడానికి గంజినీళ్ళయినా లేవు!...రాత్రి మాత్రం? వుంటేగా...నిలబడిపోయిన వెంకడికి బస్సుల హారన్‌లు డబ్బాలు గలగలలుగా వినిపింపసాగాయి!...వెంటనే తడిక దగ్గరకు చేరవేసి ప్రక్క గూటిలో వున్న పుల్లవకటి తీసుకుని నములుకుంటూ బస్‌స్టాండువయిపు బయలుదేరాడు.

నడుస్తున్న వెంకడికి స్టాండు దగ్గరలో పెద్ద గుంపు వకటి మూగివుండటం కనిపించింది. వాళ్ళ ప్రక్కగా వెళ్ళి నిలబడ్డాడు. అక్కడో ముసల్ది వొక పిల్లవాడ్ని పడుకోబెట్టి ప్రక్కనకూచుని అందర్నీ అడుగుకొంటున్నది. ఆ పిల్లవాడి వంటినిండా రక్తం మరకలు! గుడ్డలు పైన కప్పివున్నాయి. ఆ ముసల్ది అందరితోనూ చెప్పి ఏడుస్తున్నది. "బాబూ! ధర్మం చెయ్యండి! ఈడు నా కొడుకు! నిన్న రేతిరి కారు గుద్దేసింది. ఆ బాబు ముప్పై రూపాయలిచ్చిండు! నాకు కూడుపెట్టేవారు ఎవరూ నేరు! ఈడి కట్టంమీదే బతుకుతున్నాం. ధర్మాత్ములు దయసూపండి బాబయ్యా! ధర్మాసుపత్రి కెళితే వంద రూపాయలు కావాలన్నారు. ఇలా వుంది ఆ ముసలిదాని బాధ.

మెల్లగా ఇవతలికి వచ్చి అప్పుడే వచ్చిన బస్సువైపు ఆశగా వెళ్ళాడు. ఫ్చ లాభంలేదు! బేరం గిట్టుబాటు కానేదు! అయినా వెంకడి కళ్ళముందు ఇందాకటి ముసలిది! ఆ రక్తంతో పడున్న కుర్రాడే కనబడుతున్నారు. ఇంతలో ఏదో మరచిపోయినవాడిలాగ గబగబా గుడిసె వయిపు నడవసాగేడు.

గుడిసె ముందుకువెళ్ళి రంగా అని పిలిచాడు కొడుకుని. బయటకు వచ్చిన 10 ఏళ్ళ కొడుకుతో రోడ్డుమ్మట నడవసాగాడు! ఇంతలో ఎదురుగుండా సిటీబస్సు రయ్‌మని వస్తున్నది. అంతే!...ఎవ్వరో కెవ్వుమని అరిచారు. కీచుమంటూ బస్సు ఆగిపోవటం చుట్టుప్రక్కల వాళ్ళు పరుగెత్తుకు రావడం! కండక్టరూ, డ్రైవరూ ఏడుపు మొహాలతో రావడం జరిగిపోయింది! ఎవరో అంటున్నారు హాస్పిటల్‌కు తీసుకెళ్ళడం మంచిదని! వాళ్ళిద్దరి మధ్యన రంగడు పడి గిలగిలా కొట్టుకుంటున్నాడు. కాళ్ళమీంచి బస్సు పోయింది! ఎవరో అడిగారు ఈ మనిషి తాలూకువాళ్ళు ఎవరయినా వున్నారా అని! వెంకడు సన్నగా "నేను ఆడి బాబునండి" అన్నాడు. అయితే ఇలరా అని ఓ పెద్దమనిషి వెంకడ్ని డ్రైవర్ని ప్రక్కకు తీసుకెళ్ళి బేరం సాగించి 100 రూ. కు




లేకుండా (పెట్టకుండా) వెంకడికి డబ్బు ఇప్పించి చక్కాపోయాడు.

ఆ వంద రూపాయలతో వెంకడు కొడుకుని బుజాన్ని వేసుకుని కాలుకు కట్టుకట్టి తిన్నగా సారా కొట్టుకు పోయి 5 రూపాయలు 5 రూ. పెట్టి బ్రాకెట్టుకట్టి, రత్తికి మందు, కొంచెం నూకలు తీసుకుని రాత్రి 9 గంటలకు తూలుతూ ఇంటికి బయలుదేరాడు.

ఆ మర్నాడు బస్టాండులో కొడుకుని ముందు పడుకోబెట్టి అడుక్కుంటున్న వెంకడి దగ్గరకు ప్రక్క గుడిసె అప్పిగాడు పరుగెత్తుకొచ్చి రత్తమ్మ ఆడపిల్లను కన్నాది రారా అని చెప్పాడు. గబగబా ముందున్న డబ్బులు ఏరుకుని కొడుకుని బుజాన్ని వేసుకున్న వెంకడికి అనుమానం వచ్చింది. దింపి కొడుకు ముఖం చూసాడు! మళ్ళీ చూసాడు! అంతే! కొడుకుని క్రింద పడవేసి మీదపడి ఏడవసాగేడు. కొడకా ఈ చేతుల్తో నిన్ను బస్సు కింద తోసాన్రా అని—

కథాంజలి

[చక్కని కథల మాస పత్రిక]

స్థాపితం 1938.

విడి ప్రతి ... 50 పైసలు

సంవత్సర చందా ... రూ. 9-00

(రెండు ప్రత్యేక సంచికలతో సహా)

నేడే చందాదారలుగా చేరండి.

అన్ని హిగ్గిన్ బాథమ్స్ బుక్ స్టాల్సులో దొరుకును.

♦ కథాంజలి ♦

నెం. 10, మురుగేశ మొదలి వీధి,

మదరాసు - 600 001.